ఓ స మీ క్ష

పుస్తకం

పశ్శియ ప్రణయ ప్రబంధం

కవి :- కవిరాజాధిరాజు వేదం విస్సన్నగారు.

ఈ ప్రబంధరాజం శ్రీ శ్రీ శ్రీ రాజబహద్దూర్ విగతమస్తిష్క మహారాజావారికి అంకితమీయబడింది. వారు నూతనంగా స్వీకరించిన దేశభక్తి మతానికి చిహ్నంగా యింతటి ఉద్గ్రంథాన్ని చేతికాగితంమీద పేజీకి ఒకేపంక్తిచొప్పున అచ్చొత్తించారు. ఖద్దరు గుడ్డతో బైండుచేయించారు.

ఆదినుండి అంత్యంవరకూ గండభేరుండ సమాసాలతో, కవిత్వం మంచి ఎండుకొబ్బరి పాకంలోనడిచింది.

పాఠకలోకాని కిది తలగడదిండుగానూ, తలంటుపీటగానూ, దీపపు శెమ్మెగానూ వారి తెలివితేటలనుబట్టి ఉపయోగించగలదు. యిలాంటి సర్వోపయోగి భాషతో నిమిత్తంలేకుండానే ప్రపంచమంతటా, గదిగదిలో తప్పక వుంచదగినది.

పాఠకుల సౌకర్యార్థం యీ గ్రంథానికి అనుబంధంగా సూర్యరాయాంధ్ర నిఘంటువులాంటిది ఒకటి చేర్చివుండవలసింది.

వలయువారు......